తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

బుధవారం | 12 ఆగస్ట్ 2026 | పేజీలు : 08




Follow :

## ప్రతిభతో పాటు విద్యలోనూ విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్
- పాఠశాలల్లో నాణ్యమైన పౌష్టికాహారం, పల్లె దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలి
- కిన్నెరసాని గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాల, యానం బైలు పాఠశాల, పల్లె దవాఖాన, రాజాపురం అంగన్వాడీ కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**భద్రాద్రి కొత్తగూడెం/ఆగస్టు 12/ జనంసాక్షి :** పాల్వంచ మండలం కిన్నెరసాని గ్రామం, యానం బైలు, రాజాపురం ప్రాంతాల్లోని పాఠశాలలు, పల్లె దవాఖాన, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాల, యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, యానం బైలు పల్లె దవాఖాన, రాజాపురం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులు, చిన్నారులు, గ్రామీణ ప్రజలకు అందుతున్న విద్య, క్రీడా శిక్షణ, వసతి, భోజనం, వైద్య సేవలు, పౌష్టికాహారం, పారిశుద్ధ్యం తదితర సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు క్షేత్రస్థాయిలో సేవల అమలును స్వయంగా పరిశీలించారు. కిన్నెరసాని గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, లైబ్రరీ, క్రీడా ప్రదేశాలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భవనాల పరిస్థితి, ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, అందుతున్న సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు

## తెలంగాణలో పారిశ్రామిక కారిడార్లు, ఇండస్ట్రియల్ పార్కుల పరిస్థితేమిటి?

### లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం కార్పొరేషన్ (జనంసాక్షి) :** తెలంగాణలో పారిశ్రామిక కారిడార్లు, పారిశ్రామిక పార్కుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, కొత్త పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటు, పరిశ్రమలకు అందుతున్న ప్రోత్సాహకాలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి లోక్‌సభలో మంగళవారం ప్రశ్నలు సంధించారు. వీటికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానమిచ్చారు. పారిశ్రామిక కారిడార్లతో భారీ పెట్టుబడులు జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద హైదరాబాద్--నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌లోని జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపింది. సంగారెడ్డి జిల్లాలో 3,245 ఎకరాల్లో రూ.2,361 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. సుమారు రూ.10,000 కోట్ల పెట్టుబడులు, 1.74 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని కేంద్రం తెలిపింది.వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు.. పీఎం మిత్ర పథకం కింద గరిష్ఠంగా రూ.200 కోట్ల అభివృద్ధి మూలధన సాయం అందనుందని తెలిపారు. రాష్ట్రానికి కొత్త పారిశ్రామిక క్లస్టర్ల ప్రతిపాదనలపై..కొత్త పారిశ్రామిక క్లస్టర్ల కోసం రాష్ట్రాలు ప్రతిపాదనలు సమర్పించవచ్చని కేంద్రం తెలిపింది. ఇదే సమాధానంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడులో 60 ఎకరాల్లో మెగా ఫుడ్ పార్కు ఏర్పాటుకు కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ ఆమోదం తెలిపినట్లు వెల్లడించింది. ప్రాజెక్టు ఆమోదిత వ్యయం రూ.109.59 కోట్లుగా పేర్కొన్నారు. తెలంగాణ నూతన ఎంఎస్ఎంఈ విధానం--2024 కింద పరిశ్రమలకు భూమి రాయితీ, స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్, పెట్టుబడి సబ్సిడీ, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్, ఎస్‌జీఎస్‌టీ రీయింబర్స్‌మెంట్ వంటి ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయని కేంద్రం వివరించింది.



## ఇంటి పెరట్లో విరబూసిన అరుదైన బ్రహ్మకమలం

### హిమాలయ ప్రాంతాల్లో కనిపించే బ్రహ్మ కమలం
### సీనియర్ పాత్రికేయులు గాదె గిరిధర్ రావు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 11 (జనంసాక్షి) :** హిమాలయ ప్రాంతాల్లో అరుదుగా కనిపించే పుష్పంగా బ్రహ్మకమలానికి ప్రత్యేక గుర్తింపు ఉందని సీనియర్ పాత్రికేయులు, టీయూడబ్ల్యూజేఐజేయు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు అన్నారు. తమ ఇంట్లో ఎంతో ఇష్టం భక్తితో ఇంటి పెరట్లో పెంచుతున్న మొక్కకు అరుదైన బ్రహ్మకమలం పుష్పం విరబూయడంతో వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తెల్లని రేకులతో ఆకర్షణీయమైన ఆకృతిలో వికసించిన ఈ పుష్పం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ పూలకు భిన్నంగా బ్రహ్మకమలం రాత్రి వేళ వికసించడం దీని ప్రత్యేకత అని వికసించిన సమయంలో ఆహ్లాదకరమైన పరిమళాన్ని వెదజల్లడంతో పాటు పుష్పం కొద్దిసేపు మాత్రమే పూర్తిగా వికసించి అనంతరం వాడిపోవడం వల్ల దీనిని చూసేందుకు చాలామంది ఆసక్తి చూపుతారు. ఇంట్లోనే పెంచుకున్న మొక్కకు పుష్పం రావడంతో కుటుంబ సభ్యులు ఈ అరుదైన దృశ్యాన్ని ఫొటోలు తీసి భద్రపరుచుకున్నారు. స్థానికులు సైతం పుష్పాన్ని ఆసక్తిగా తిలకిస్తూ ఇళ్లలో మొక్కలను పెంచుకోవడం వల్ల ప్రకృతి అందాలను ఆస్వాదించవచ్చని పేర్కొన్నారు.

## ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన

### రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించాలి: జెడ్పీ సీఈఓ శిరీష



**పెన్‌పహాడ్, ఆగస్టు 11 (జనం సాక్షి ) :** ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురిసే అవకాశంలేనందున వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని జెడ్పీ సీఈఓ శిరీష అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామంలో నిర్వహించిన రైతులతో మాట,పంట మార్పిడికి బాట కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఏ జానయ్య తో కలిసి ఆమె రైతులకు అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. నాగార్జునసాగర్ జలాశయంలో నీటి మట్టం తక్కువగా ఉన్నందున సాగర్ ఎడమ కాల్వకు సాగునీరు విడుదల చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో కంది, పెసర, మినుము, బొబ్బర్లు, అలసందలు, జొన్నలు, కూరగాయలు తదితర ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు భూసారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఆయిల్‌పామ్ తోటల సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలని సూచించారు. రైతులు ఫామ్ పాండ్లు, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, కూరగాయల సాగుకు ప్రభుత్వం నుండి సహకారం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలో స్థానిక తహసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, భక్తలాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీ నాగేశ్వరరావు, జిపిఓ యాదగిరి, ఏఈఓ కోడి మురళి, ఆయా గ్రామాల సర్పంచ్ లు వల్లంపట్ల సైదమ్మ లింగయ్య, కొండేటి మౌనిక పవన్, జుట్టు కొండ యమునా గణేష్, ఉప సర్పంచ్ వరికుప్పల రాము, పంచాయతీ కార్యదర్శులు నిగిడాల జానయ్య, అనంతారం గ్రామ పంచాయతీ కార్యదర్శి వి. సోమయ్య, బి ఆర్ ఎస్ మండల పార్టీ మాజి అధ్యక్షులు దొంగరీ యుగంధర్, ఎల్లంల జగన్, గద్దల నాగయ్య, సద్దల వంశీ, వలపట్ల రవి, బిక్షం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచుల ఫోరం



**తుర్కపల్లి, ఆగస్టు 11 (జనం సాక్షి) :** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సాక్షి జర్నలిస్టు దుగ్యాల రవికుమార్ మరణించడంతో ఆయన కుటుంబానికి 40 వేల రూపాయలు, ప్రజాతంత్ర జర్నలిస్టు ముత్రాజుపల్లి చంద్రం ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, పిఏసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సోమోల వెంకటేష్, బొత్త రాములు, ధూప్ సింగ్ నాయక్ ,రాజారాం నాయక్, సీతరాజు, సుధాకర్ నాయక్, సంతోష్ రెడ్డి, గుండా సిద్ధులు, సతీష్ కుమార్, సోన్నాయిల రఘు, రజిని సురేందర్ నాయక్, కర్రే మాధవి కరుణాకర్ గౌడ్, జేరుపోతుల కరుణాకర్, దొంకన రేణుక వెంకటేష్, పాంగల పవనిత బాలకృష్ణ ,పిఏసిఎస్ డైరెక్టర్లు గుగులోతు హనుమంతునాయక్, పల్లెపహాడ్ ఉపసర్పంచ్, పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్లకు ఈ నెల 31 వరకు దరఖాస్తులు



**అశ్వాపురం ఆగస్టు 11 (జనం సాక్షి):**తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకానికి అర్హులైన వారు ఈ నెల 11 నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అశ్వాపురం ఎంపీడీవో జి. ముత్యాల రావు తెలిపారు. అర్హులైన వారు గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు తదితర అర్హులైన కేటగిరీల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. వికలాంగులకు 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం (వినికిడి వైకల్యానికి 51 శాతం) ఉండి యూ డి ఐ డి, సదరం ధ్రువీకరణ పత్రం అవసరమని తెలిపారు.అర్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో సమీప గ్రామ పంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఎంపీడీవో సూచించారు. గడువు అనంతరం వచ్చిన దరఖాస్తులను పరిశీలించబోమని స్పష్టం చేశారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**కల్లూరు ఆగస్టు 11(జనం సాక్షి):**కల్లూరు సబ్-కలెక్టర్ డివిజనల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్అధ్యక్షతన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ-2026 కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎన్యుమరేషన్ ఫారమ్‌ల డిజిటైజేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయినట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు.అదేవిధంగా, సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ నెం. 61, 64లలో ఓటర్ల సంఖ్య 1,200కు మించడంతో, ఓటర్లకు సౌకర్యవంతమైన సమర్థవంతమైన ఎన్నికల నిర్వహణను నిర్ధారించేందుకు, ఆయా పోలింగ్ ప్రాంతాల్లో అదనంగా రెండు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు వెల్లడించారు.ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరించాలని సబ్-కలెక్టర్ కోరారు.

## రెడ్డి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి



**ఆత్మకూర్ (ఎం)ఆగష్టు,11(జనం సాక్షి):** మండల కేంద్రం లో ని ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పట్టణ రెడ్డి సంఘం సమావేశంలో , రెడ్డి సంఘం మండల అధ్యక్షులు బొబ్బల ఇంద్రా రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ నుఏర్పాటు చేయాలిని, అలానే వెయ్యి కోట్ల బడ్జెట్కేటాయించాలి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల విద్యా ఉద్యోగ ఉపాధి,రాజకీయ అవకాశాల్లో జుబొ 10 % అమలు చేయాలి. వ్యవసాయం చేసే 60 ఏళ్లు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ మంజూరి చేయాలి.ఆత్మకూరుమండల ప్రాంత రైతులకు తక్షణమే బునాది కాల్వ పనులను పూర్తి చేసి సాగు నీరు అందించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు యాస లక్ష్మా రెడ్డి,యాస పద్మా రెడ్డి, యాస ఇంద్రా రెడ్డి, యాస రాజలింగా రెడ్డి, పిన్నింటి మోహన్ రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, బూరెడ్డి మల్లా రెడ్డి,పైళ్ల దామోదర్ రెడ్డి, నాగం లక్ష్మా రెడ్డి,పైళ్ల బుచ్చి రెడ్డి, నాగం యాది రెడ్డి,యాస శ్రీనివాస్ రెడ్డి, బొబ్బల అంజి రెడ్డి,సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, నాగం మధుసూధన్ రెడ్డి, జక్క శివా రెడ్డి, కొండల్ రెడ్డి, కొల్లు కృష్ణా రెడ్డి, యాస కృష్ణా రెడ్డి, రామచంద్రా రెడ్డి, నాగం నర్సి రెడ్డి, సామ మల్లా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్ లపై సీపీఎం ప్రజా ఉద్యమం

### 31న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సీపీఎం మహాధర్నా



**యాదాద్రి భువనగిరి జిల్లా, ఆగస్టు11(జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో గత, ప్రస్తుత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని వాటి పరిష్కారం కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కీలక ప్రాజెక్టులుగా ఉన్న బస్వాపురం ప్రాజెక్టు, గంధమల్ల ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, నవాబ్ పేట రిజర్వాయర్ ప్రాజెక్టు, చిన్న నీటి పారుదల కాలువలైన ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాదిగాని, ఆసిఫ్ నహర్ కాలువ పునరుద్ధరణ పనులు పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29, 30, 31తేదీలలో సీపీఎం చలో హైదరాబాద్ పేరిట రైతులు, నిర్వాసితులు,ప్రజలతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై 31న హైదరాబాద్ ఇందిరా ధర్నా చౌక్ కు చేరుకుంటుందన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే “ మహా ధర్నా “ లో రైతులు, వ్యవసాయ కార్మికులు, నిర్వాసితులు, వృత్తి దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 90 శాతం పూర్తయిన బస్వాపురం ప్రాజెక్టుకు మిగతా నిధులు ఇవ్వడంలో జాప్యంపై వివరణ ఇవ్వాలన్నారు. సుమారు 420 కోట్లకు పైచిలుకు డబ్బులు నిర్వాసితులకు చెల్లించవలసి ఉందన్నారు. 80 కోట్లు మంజూరు చేసినట్లు చెబుతున్న ఫైనాన్స్ కమిటీ వద్ద సంవత్సరం నుండి నిధులు నిలిచిపోయాయి. అన్నారు. అరకోర, అత్తెసరు నిధులు కేటాయిస్తూ దశాబ్దాల తరబడి ప్రాజెక్టు పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సీపీఎం పోరాటం చేస్తుందన్నారు. భూ నిర్వాసితుల రైతుల ఖాతాలో నిధులు జమ చేయాలన్నారు. పాలమూరి రంగారెడ్డి ప్రాజెక్టు ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి ప్రాజెక్టుకు నీళు తేవాలన్నారు. డిండి ప్రాజెక్టు ద్వారా రాచకొండ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి రిజర్వాయర్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ మండలాల గ్రామాలకు గ్రావిటీ ద్వారా సాగు నీరు అందించాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నవాబుపేటకు నీళ్లు ఇస్తామని సుమారు 15 సంవత్సరాల కింద కాల్వలు తోవ్వారని కానీ అందులో నీళ్లు లేక నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువ వెడల్పు పనులు నిలిచిపోయాయి అన్నారు. పిలాయిపల్లి, బునాదిగాని కాలువల పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. కాలువల కింద 30 కల్వర్టులు కట్టవలసి ఉందన్నారు. జిల్లాలో మూసి ప్రక్షాళన, గోదావరి జలాలు అనుసంధానంకై ప్రభుత్వం దగ్గర డిపిఆర్ లేదని విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపడానికి పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించి నిధులు కేటాయించాలని, శామీర్పేట కాల్వ ద్వారా బొమ్మలరామారం, బీబీనగర్, భువనగిరి, పోచంపల్లి మండలాలకు సాగునీరు అందించాలన్నారు. ఈ నెల 16న సాగు తాగునీటి సమస్య పరిష్కారం కోసం వివిధ రాజకీయ పక్షాలతో, ప్రజాసంఘాలతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం భువనగిరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 31న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు పెద్ద ఎత్తున అన్ని వర్గాలు తరలిరావాలని యండి జహంగీర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

### అయోధ్య రామాలయ రూ.200 కోట్ల చోరీ చోర్




**కొండమల్లేపల్లి, ఆగస్టు 11(జనంసాక్షి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిన ఘనతను సొంతం చేసుకుందని, రామభక్తులం అని చెప్పుకునే మోడీ, అమిత్ షా, బిజెపి నేతలు వారి పాలనలో అయోధ్య రాముడికి రక్షణ లేకుండా పోయిందని అక్రమార్కులకు బిజెపి అడ్డగా ఉందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకుమంగళ వారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సిపిఐ ప్రచార జాత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రామభక్తులం అని చెప్పుకునే మోడీ, అమిత్ షా, బిజెపి నేతలు వారి పాలనలో అయోధ్య రామాలయం రూ.200 కోట్ల రూపాయల చోరీ చోరీ జరిగితే ఇంతవరకు విచారణ చేయలేదన్నారు. అయోధ్య రామాలయం రూ.200 కోట్ల రూపాయల చోరీపై రామ భక్తులకు మోడీ, షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ అక్రమార్కులకు బిజెపి అడ్డగా ఉందని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత యూపీఏ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వమని ఆకాశాన్ని అంటుతున్నాయని మేము అధికారంలోకి వస్తే ధరలు తగ్గించి ప్రజల కొనుగోలు శక్తి చేసే విధంగా అందుబాటులోకి తీసుకువస్తామని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చాక మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా తీసుకువస్తే రైతులు తిరుగుబాటు చేసినందున కేంద్ర ప్రభుత్వం ఆయా నల్ల చట్టాలను వెనక్కు తీసుకోక తప్పలేదని అన్నారు. వ్యవసారంగానికి సబ్సిడీ ఎత్తివేశారని గిట్టుబాటు ధరలు లేవని విదేశాలలో మూలుగుతున్న నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పౌరుడికి 15 లక్షల రూపాయలు అకౌంట్ లో వేస్తామని చెప్పి పెద్ద నోట్ల మార్పిడి చేసి ఏ ఒక్కరి పైన ఇంత వరకు చర్య తీసుకున్న పాపన పోలేదని అన్నారు. బ్యాంకులను, ఎల్ఐసి, రైల్వేలను, రక్షణ రంగం తదితర వాటిని ప్రైవేటుపరం చేసే దిశగా మార్చడం దేశ దౌర్భాగ్యానికి నిదర్శనమని అన్నారు. బిజెపి పాలనకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త పాదయాత్రలు ఆగస్టు 6 నుండి ప్రారంభమైన ఈ దేశవ్యాప్త పాదయాత్రలు వివిధ జిల్లాలు, గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై ఈ జాత ద్వారా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ఉన్న ప్రజా సమస్యల పైన పోరాటాలు కొనసాగిస్తూ మార్పు రావాలి మోడీ ప్రభుత్వం దిగాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన ఛలో ఢిల్లీ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీన ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ అంజయ్య నాయక్, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరచారి, సొమ్లానాయక్, మైనుద్దీన్, వెంకటరమణ, దేప సుదర్శన్ రెడ్డి, కనకాచారి, శైలేష్, నూనే రామస్వామి, పల్లా రంగా రెడ్డి, చరణ్ రెడ్డి, జయరాములు, కాంతా రావు, శ్రీను, ఆంజనేయులు, యాదయ్య, మధు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



**ఆత్మకూర్ (జనం సాక్షి )ఆగస్టు 11:**మండలంలో ని పల్లెర్ల రైతువేదిక లో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమంలో భాగంగా “ప్రకృతి వ్యవసాయం అనే అంశంపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్ట్ దేవ్ సింగ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సాగులో పెరుగుతున్న రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ, నేలలో సహజ జీవసారం మరియు సూక్ష్మజీవుల కార్యకలాపాలను పెంపొందించే విధంగా వ్యవసాయం చేయడమే ప్రకృతి వ్యవసాయం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు.దీనివల్ల నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ తండ మంజుల,పిఎసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ , స్థానిక వ్యవ సాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల.నరేందర్ గుప్తా,మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ తండ నర్సింహా,మండల విస్తరణ అధికారులు రాజశేఖర్, ఎ.వేణు,కె.క్రాంతి,సౌమ్య మరియు శిక్షణలో రైతులు ఎదుల్లా మల్లారెడ్డి,మాధవ రెడ్డి,సోలిపురం యాదిరెడ్డి,మేడి రామలక్ష్మయ్య,పాలేం నర్సింగరావు,ఏనుగు మధుసూదన్ రెడ్డి,లోడి నాగరాజు ,లింగస్వామి, మచ్చగిరి, మేడి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి వారి మాస కళ్యాణం



**సూర్యాపేట ఆగస్టు 11 (జనంసాక్షి):** జిల్లా కేంద్రం లోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మంది రంలోని సీతారామ చంద్ర స్వామి వారి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా మంగళ వారం స్వామివారి మాస కళ్యాణంను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు పంచామృత అభిషేకం నిర్వహించారు.పట్టు వస్త్రాలు అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు. శాస్త్రోక్తంగా కళ్యాణతంతును నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్,ఈగ వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమ సుమన్, వాసా కృష్ణ, వెంకన్న, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, భక్తులు,మందిర మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి



**సూర్యాపేట ప్రతినిది ఆగస్టు 11, (జనంసాక్షి):**విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్‌పవార్ అన్నారు. మంగళ వారం ఆయన ఆత్మకూరు (ఎస్) కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, వసతి గదులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలిసి కాసేపు ముచ్చటించి, వారి విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు.మెనూ గురించి ఆరా తీశారు.భోజనం నాణ్యతగా ఉందని, ఇదే నాణ్యతను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు.చదువుతో పాటు పౌష్టికాహారం కూడా విద్యార్థులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు.పెద్దయ్యాక ఏమవుతారని విద్యార్థులను ప్రశ్నించగా పలువురు విద్యార్థులు డాక్టర్, ఇంజనీర్, కలెక్టర్ అవుతామని ఉత్సాహంగా సమాధానమిచ్చారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని చూసి ఆయన అభినందించారు.సొంత కాళ్లపై నిలబడాలంటే చదువే ఏకైక మార్గమని, కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని అన్నారు.ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు.తాగునీటి వసతి, టాయిలెట్ల నిర్వహణ నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే కాకుండా, వారి ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విశాల్, తహసిల్దార్ అమిన్ సింగ్ ప్రిన్సిపాల్ వై.సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పథకం ద్వారా నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ



**యాదగిరిగుట్ట ఆగస్టు 11 (జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పథకం ద్వారా అందించనున్న నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో పరిశీలించారు.ఈ సందర్భంగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులతో ఆయన మాట్లాడి వారి సమస్యలు, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రేపటి నుంచి ఉదయం వేళల్లో సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి, చేయూత పథకం ద్వారా నూతన పెన్షన్లకు అర్హులైన వారి దరఖాస్తులను స్వీకరించేందుకు సహకరించాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సూచించారు.

# ఆరుతడి పంటలను సాగు చేయాలి

## పొలాల్లోకి దిగిన సూర్యాపేట కలెక్టర్



**నూతనకల్/ మద్దిరాల, ఆగస్టు11( జనంసాక్షి):**వాతావరణం మారుతోంది నీళ్లు తగ్గుతున్నాయి, అందుకే తక్కువ నీటితో ఎక్కువ లాభం వచ్చే ఆరుతడి పంటల వైపు మళ్లండని సూర్యాపేట జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. మంగళవారం జిల్లాలో నిర్వహిస్తున్న రైతులతో మాట – పంట మార్పిడికి బాట కార్యక్రమంలో భాగంగా ఆయన ఆత్మకూరు(ఎస్ ),నూతనకల్, మద్దిరాల మండలాల్లో పర్యటించారు. స్వయంగా వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లి రైతులతో ముచ్చటించారు. లిజర్బరా సాగు బాగుందిలి,ఆత్మకూరు మండలంలోని వీరారెడ్డి, సందీప్ రెడ్డి పొలాల్లో సాగవుతున్న పెసర, బంతి తోటలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం తుమ్మలపెనపాడ్ గ్రామంలో రైతు సౌనయ్య సాగు చేస్తున్న 'జర్బరా' పూల పాలీహౌస్‌ను చూసి అభినందించారు. వరికి బదులు ఇలాంటి కొత్త రకం పంటలు వేయడం వల్ల ఆర్థికంగా మంచి లాభాలు ఉంటాయని చెప్పారు. కంది, బొబ్బర్లు, వేరుశనగ, మొక్కజొన్న, జొన్నలు, సజ్జలు, కూరగాయలు పండిస్తే తక్కువ కాలంలోనే చేతికి డబ్బులొస్తాయని వివరించారు.అంతర పంటలతో అదనపు ఆదాయంలి,మద్దిరాల మండలం పోలుమల్లలో రైతు ఎల్లు వెంకటరెడ్డి ఆయిల్ పామ్ తోటలో అంతర పంటగా పెసర వేయడాన్ని కలెక్టర్ పరిశీలించారు. మిగిలిన భూముల్లో మిర్చి సాగు చేసుకోవాలని సూచించారు. నూతనకల్లు మండలంలో కొండ్ర వెంకటరెడ్డి, వినోద పొలాల్లో పత్తి, కంది అంతర పంటలను చూసి సలహాలిచ్చారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు వరి సాగును తగ్గించుకోవాలని కోరారు.ఆయిల్ పామ్ పెంపకమే లక్ష్యంలి,జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ఒక ఉద్యమంలా చేపట్టాలని ఉద్యానవన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కొత్తగా ఆయిల్ పామ్ వేసే రైతులకు పూర్తి సమాచారం అందించాలి.మండలంలో సక్సెస్ అయిన రైతుల విజయగాథలను ఇతరులకు వివరించాలని సూచించారు. పది రోజుల పాటు నిర్వహించే రైతులతో మాట ప్రోగ్రామ్‌ను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న భూములను గుర్తించి, ఆ రైతులను పంట మార్పిడి వైపు మళ్లించాలని ఆదేశించారు.మండలాల్లో విత్తనాలను ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని, క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన, విస్తరణ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆత్మకూరు (యస్) నూతనకల్ మద్దిరాల మండల ప్రత్యేక అధికారులు డి.విశాల్, భారతి, తహసిల్దార్లు అమిన్ సింగ్, శ్రీనివాస్ రావు, తబిత, నూతనకల్ ఎంపీడీవో సునిత, వ్యవసాయ అధికారులు సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కల్లూరు ఆగస్టు 11(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలను కల్లూరు మండలం వ్యాప్తంగా గ్రామ గ్రామానకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారంకోలాహలంగా నిర్వహించారు. కల్లూరు మున్సిపాలిటీ పట్టా మెయిన్ సెంటర్లో అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు ఆధ్వర్యంలోపలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి జన్మదిన వేడుకల కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, కలర్ పెన్సిల్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యార్థులకు 250 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ.సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు .జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు సహకారంతో పసుమర్తి సతీష్ ఆర్థిక సహాయంతో కళాశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి వీలుగా 250 స్టీల్ ప్లేట్లు, గ్లాసులను కళాశాల లో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావులు మాట్లాడారు. ఎ ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉచిత విద్యను అందిస్తుందని అన్నారు. విద్యా ర్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాం క్షించారు. కల్లూరు మండల వ్యాప్తంగా జరిగిన ఎమ్మెల్యే రాగమయి జన్మదిన వేడుకల కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు శ్రీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, భూక్యరాంబాయి బీరవెల్లి మాధవ్, ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, గుండ్ల పుల్లారావు, ఖమ్మం పాటి రాధా వీరస్వామి, దాసరి సుధారాణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, లక్కినేని కృష్ణ, భాగం ప్రభాకర్, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఆళ్లకుంట నరసింహారావు, బొల్లం రామారావు, భైర్ల కాంతారావు, టౌన్ ప్రెసిడెంట్ ఎస్కే ఉస్మాన్, మైనార్టీ నాయకులు షేక్ బాజీ భాయ్, బోల్లం శంకర్ గౌడ్, కుంచాల వీరయ్య, సయ్యద్ బాజీ, వై కంటి శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీను, జంగం నరసింహారావు, పుల్లా చారి,తల్లపు రెడ్డి అనిమిరెడ్డి, , జంగా పిచ్చి రెడ్డి, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, కెవిఆర్ చౌదరి, కొండపల్లి శ్రీమన్నారాయణ, చిన్న కోరుకొండి సర్పంచ్ బూదాటి గీత నారపరెడ్డి, పేరువంచ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి, నల్లగట్ల పుల్లయ్య, రేపాకుల రామకృష్ణ, మర్సకట్ల బాలశౌరి, మచ్చ వెంకటేశ్వరరావు, పెద్ద కోరుకొండి సర్పంచ్ దేవ రపు నాగమణి సత్యనారాయణ తోటకూర శేషగిరిరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల నరసయ్య 3 వ వర్ధంతి



**వలిగొండ, ఆగస్టు 11 (జనం సాక్షి )**దివంగత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య 3 వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఆయన స్వగ్రామమైన నరసయ్య గూడెం, ఆరూరు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ రెండు గ్రామాలలో ఉన్న తుమ్మల నరసయ్య విగ్రహానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్, మాట్లాడుతూ తుమ్మల నరసయ్య సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పార్టీ కోసం పని చేసి చివరి ప్రాణం పోయే వరకు కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను వదలలేదని వారన్నారు ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరిచిపోలేని మని ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని కోరారు ఆయన బ్రతికున్నంత కాలం నిరంతరం ప్రజల మధ్యనే ఉండి పార్టీకి నిస్వార్థంగా సేవలందించాడని ఆయన చేసిన సేవలు ఏనాడు కూడా చెదిరిపోనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి ,మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు ,వలిగొండ సింగల్ విండో చైర్మన్ గరిసె రవి ,మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు ,నాయకులు చిట్టెడి జనార్ధన్ రెడ్డి ,గంగాపురం సతీష్ ,కాసుల వెంకన్న గౌడ్ ,గుండు దానయ్య , సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగారెడ్డి, ఐటి పాముల రవీంద్ర ,బాల శంకర్ ,మచ్చ గిరి గుట్ట డైరెక్టర్లు రాధారపు రమేష్ ,కూర వెంకన్న ,జినుకల దానయ్య ,బండారు నరసింహారెడ్డి ,నరసయ్య ,కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొట్టిపర్తిని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి



**తుంగతుర్తి, ఆగస్టు 11,(జనం సాక్షి):**గొట్టిపర్తిని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని బహుజన ప్రజా సమితి (బీపీఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు గొట్టిపర్తి నూతన మండల కేంద్రం ఏర్పాటు సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు బీపీఎస్ అధ్యక్షుడు అడ్వకేట్ చింతకుంట్ల హరిబాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...గొట్టిపర్తి మండల కేంద్రంగా ఏర్పాటైతే పరిసర గ్రామాల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. జలాల్ పురం, రావులపల్లి తండా, రాఘవపురం, రావులపల్లి, గొట్టిపర్తి, మామిడాల, మానాపురం తండ తదితర గ్రామాల ప్రజలకు పరిపాలనా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.నూతన మండల కేంద్రం ఏర్పాటుతో మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, ఆసుపత్రి, విద్యాసంస్థలు, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అదేవిధంగా వారాంతపు అంగడి ఏర్పాటుతో పాటు కొత్త దుకాణాలు, వ్యాపార సంస్థలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.కొత్త రహదారుల నిర్మాణంతో ప్రాంతీయ అభివృద్ధి వేగవంతమవుతుందని, భూముల విలువ పెరగడంతో పాటు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, ఇతర నిత్యావసరాలు స్థానికంగానే లభించే అవకాశం ఉంటుందని అన్నారు.గొట్టిపర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం కేవలం పరిపాలనా సౌకర్యం మాత్రమే కాదు.. చుట్టుపక్కల గ్రామాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసే నిర్ణయం అని బహుజన ప్రజా సమితి నాయకులు పేర్కొన్నారు.సాధన కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం,గొట్టిపర్తి నూతన మండల కేంద్రం ఏర్పాటు సాధన కమిటీ ఆధ్వర్యంలో నేడు గొట్టిపర్తి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించే కార్యక్రమానికి ప్రజలు, యువత, రైతులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చింతకుంట్ల నాగేష్, పరమేష్, తడకమల్ల యాకయ్య, అవిలయ్య, సురేష్, అశోక్, బన్నీ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంత.. ప్రమాదానికి ముప్పు



**వలిగొండ, ఆగస్టు 11( జనం సాక్షి ):**మండలంలోని నాగారం నుండి చౌటుప్పల్ వెళ్లే బట్టి మైసమ్మ గుడి దగ్గరలోని ప్రధాన రహదారులపై గుంత ఏర్పడటంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లలో ప్రయాణించే వారు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు చేరడంతో వాటి లోతు తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అనుష ఉన్నత చదువులకు లయన్స్ క్లబ్ చేయూత

## రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత



**చింతపల్లి, ఆగస్టు 11 (జనంసాక్షి):**చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో డిస్ట్రిక్ట్ 320-ఏ'లయన్స్ క్లబ్ హయత్‌నగర్ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామానికి చెందిన అనిత రాములు కుమార్తె అనుషకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.లయన్స్ క్లబ్ సభ్యులు రాటకొండ లలిత దేవా ప్రసాద్ ఈ ఆర్థిక సహాయాన్ని అనుషకు అందించారు. ఈ సందర్భంగా ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలను లయన్స్ క్లబ్ తరఫున ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అనుష ఉన్నత విద్యలో రాణించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఏల చంద్రశేఖర్, జోన్ చైర్మన్ పెద్ది రెడ్డి మానిక్ రెడ్డి, క్లబ్ సెక్రటరీ వి. నిరంజన్ రెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ వి. వెంకట్ రెడ్డి, కుర్మేడు మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, డిస్ట్రిక్ట్ అడిషనల్ కాపిటల్ సెక్రటరీ అయినవోని మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎంఎల్ఎఫ్ జనరల్ సెక్రటరీగా సుక్క శ్రవణ్ కుమార్



**రామన్నపేట, ఆగస్టు 11 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా ఎం ఎల్ ఎఫ్ జనరల్ సెక్రటరీగా రామన్నపేటకు చెందిన న్యాయవాది ఏ జి పి సుక్క శ్రవణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.బలహీన వర్గాల న్యాయవాదుల హక్కులు, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని శ్రవణ్ కుమార్ తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ఎం ఎల్ ఎఫ్ ఆశయాలతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రామన్నపేట ఎం ఎల్ ఎఫ్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు ఆయనను అభినందించారు.

# రైతులు వాతావరణ హెచ్చరికలు గమనిస్తూ



**చండూరు,ఆగస్టు11(జనంసాక్షి):**మంగళవారం చండూరు మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్, వారి సిబ్బందితో కస్తాల గ్రామంలో వరి పంటకు బదులుగా కొబ్బరి తోటలో అంతర పంట కంది పంటను పండిస్తున్న కట్ట బిక్షం రైతు పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాధార పంటల గురించి పలు సూచనలు చేశారు. మండలంలోని వర్షాధార పంటల రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అధికారులు సూచించారు. అధిక ఉష్ణోగ్రతలు భూగర్భ జలాల తగ్గుదల పంటలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న ముందస్తు పంట ప్రణాళిక, నీటి సంరక్షణ అత్యంత ముఖ్యమని తెలిపారు. రైతులు సూచనలు పాటించి నష్టాల నుంచి కాపాడుకోవాలని తెలిపారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## బిజెపి రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య



**కొండమల్లేపల్లి, ఆగస్టు 11 (జనంసాక్షి):**భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా ప్రచారాన్ని నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా ప్రజలు తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని బీజేపీ పదాధికారుల సమావేశం మంగళవారం పెండ్లిపాకల గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు భూతరాజు భరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకులు మండల ఇంచార్జ్ పోతేపాక సాంబయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోతేపాక సాంబయ్య మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి జాతీయ సమైక్యతా భావాన్ని ప్రజల్లో మరింతగా పెంపొందించాలని అన్నారు. అనంతరం మండలంలోని ప్రధాన ప్రజా సమస్యలు రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా ఉద్యమం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని పోతేపాక సాంబయ్య విమర్శించారు రైతులు, యువత, మహిళలు, పేదలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నప్రోలు పద్మావతి, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు యాదయ్య, యూమోర్చ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నెల్లికంటి గోపి, ఉపాధ్యక్షులు లింగస్వామి, వశ్య నాయక్, కార్యదర్శి విజయ్, తారయ్య, వెంకటేష్ , లక్ష్మణ్, బాబూజీ, ఆనంద్, గణేష్, చందు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పారిశ్రామిక కారిడార్లు, ఇండస్ట్రియల్ పార్కుల పరిస్థితేమిటి

## లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 11 (జనం సాక్షి ) :**తెలంగాణలో పారిశ్రామిక కారిడార్లు, పారిశ్రామిక పార్కుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, కొత్త పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటు, పరిశ్రమలకు అందుతున్న ప్రోత్సాహకాలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి లోక్‌సభలో మంగళవారం ప్రశ్నలు సంధించారు. వీటికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానమిచ్చారు.పారిశ్రామిక కారిడార్లతో భారీ పెట్టుబడులు,జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం అఅకింద హైదరాబాద్--నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌లోని జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపింది. సంగారెడ్డి జిల్లాలో 3,245 ఎకరాల్లో రూ.2,361 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. సుమారు రూ.10,000 కోట్ల పెట్టుబడులు, 1.74 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని కేంద్రం తెలిపింది.వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు.. పీఎం మిత్ర పథకం కింద గరిష్ఠంగా రూ.200 కోట్ల అభివృద్ధి మూలధన సాయం అందనుందని తెలిపారు.రాష్ట్రానికి కొత్త పారిశ్రామిక క్లస్టర్ల ప్రతిపాదనలపై..కొత్త పారిశ్రామిక క్లస్టర్ల కోసం రాష్ట్రాలు ప్రతిపాదనలు సమర్పించవచ్చని కేంద్రం తెలిపింది. ఇదే సమాధానంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడులో 60 ఎకరాల్లో మెగా ఫుడ్ పార్కు



ఏర్పాటుకు కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ ఆమోదం తెలిపినట్లు వెల్లడించింది. ప్రాజెక్టు ఆమోదిత వ్యయం రూ.109.59 కోట్లుగా పేర్కొన్నారు. తెలంగాణ నూతన ఎంఎస్ఎంఈ విధానం--2024 కింద పరిశ్రమలకు భూమి రాయితీ, స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్, పెట్టుబడి సబ్సిడీ, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్, ఎస్‌జీఎస్‌టీ రీయింబర్స్‌మెంట్ వంటి ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయని కేంద్రం వివరించింది.

# గ్రామాభివృద్ధికి మరో ముందడుగు



**చంద్రుగొండ, ఆగస్టు 11(జనం సాక్షి ) ::** గ్రామస్తుల కోరిక మేరకు సర్పంచ్ బొర్రా లలిత ఆదేశాలతో గ్రామంలోని మట్టి రోడ్లకు గ్రావెల్ తోలించి రహదారులను మెరుగుపరిచే పనులు చేపట్టారు. ప్రజల సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కరించడంతో పాటు గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, పారిశుధ్యం, తాగునీరు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, పంచాయతీ కార్యదర్శి రోహిత్ కుమార్, ఉపసర్పంచ్ బాలు, వార్డు సభ్యురాలు బోడ కళ్యాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆలకుంట రాందాస్, రాందాస్, గ్రామస్తులు పాల్గొన్నారు. రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్ లలితకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# కోతుల దాడిలో ఐదేళ్ల బాలుడికి తీవ్ర గాయాలు

## కొండగడపలో భయాందోళనలు



**మోత్కూర్ ఆగస్ట్ 11 (జనం సాక్షి)**మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద మరోసారి తీవ్ర భయాందోళనకు గురిచేసింది. కొండగడపలోని యూపీఎస్ ప్రాథమిక పాఠశాలలో ఐదేళ్ల విద్యార్థి తొంట యశ్వంత్‌పై మంగళవారం కోతులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు.పాఠశాల పరిసరాల్లో ఉన్న సమయంలో కోతులు ఒక్కసారిగా విద్యార్థిపై దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. కోతుల దాడిలో గాయపడిన యశ్వంత్‌ను వెంటనే మోత్కూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొండగడపలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, పాఠశాల పరిసరాల్లో సైతం కోతులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గతంలోనే సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. చిన్నారుల భద్రతకు ముప్పు పొంచి ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు మండిపడ్డారు. ఇకనైనా అధికారులు స్పందించి కోతుల బెడదను తక్షణమే నివారించాలని, ముఖ్యంగా పాఠశాల పరిసరాల్లో విద్యార్థులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

# నిబంధనల ప్రకారం పబ్లిక్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలి



**సూర్యాపేట ఆగస్ట్ 11 (జనంసాక్షి):**జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఎన్నికలను నిబంధనల ప్రకారం ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని కోరుతూ పబ్లిక్ క్లబ్ గౌరవ అధ్యక్షులు, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ రావుకు క్లబ్ సభ్యులు మంగళవారం వినతిపత్రం అందజేశారు.అనంతరం క్లబ్ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ కౌన్సిలర్లు గండూరి కృపాకర్, తాహెర్ పాషా, ప్రముఖ న్యాయవాదులు నాతి సవీందర్, గోంద్రాల అశోక్, నల్లకుంట్ల అయోధ్య మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పబ్లిక్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.సభ్యుల్లో ఉద్యోగులు ఉన్నందున సెలవురోజున ఎన్నికలు నిర్వహించాలని కోరారు.చనిపోయిన సభ్యులను జాబితా నుంచి తొలగించిన తర్వాత ఉన్న సభ్యులందరితో కూడిన జాబితాను విడుదల చేయాలన్నారు.ప్రతి సభ్యుడికి ఫోటోతో కూడిన ఓటర్ కార్డు అందివ్వాలని పేర్కొన్నారు.నామినేషన్, విత్ డ్రాలకు గడువు కేటాయించడంతోపాటు బ్యాలెట్ బాక్స్ లు ఏర్పాటు చేసి సీక్రెట్ ఓటింగ్ నిర్వహించాలని అన్నారు.ఓటింగ్ రోజునే ఫలితాలు విడుదల చేయాలన్నారు.

# స్వామివారి సేవలో ఇన్కామ్ టాక్స్ ప్రిన్సిపాల్

## చీఫ్ కమిషనర్ సురేష్ బత్తిని, హైదరాబాద్ చీఫ్ కమిషనర్ సునీత బిల్లా



**యాదగిరిగుట్ట టెంపుల్ ఆగస్టు 11 (జనం సాక్షి):**యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శిం చుకున్న ఏపీ, తెలం గాణ రాష్ట్రాల ఇన్కామ్ టాక్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్ సురేష్ బత్తిని, హైదరాబాద్ చీఫ్ కమిష నర్ సునీత బిల్లా. వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికిన ఆలయ అర్చకులు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదాశీర్వచనం చేసిన వేదపండితులు. వారికి స్వామివారి చిత్ర పటం, లడ్డు ప్రసాదం అందజేసిన ఏఈఓ రఘు

# సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

## ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలి




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ మంగళవారం సూర్యాపేట డివిజన్ స్థాయి పోలీసు అధికారుల నెలవారి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.గత నెలలో నమోదైన కేసుల తీరుతెన్నులు, పోలీసు దర్యాప్తు, కేసుల పురోగతి స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ, పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలని స్పష్టం చేశారు. సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళికతో పని చేస్తూ కృషి చేయాలని అన్నారు.మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పని చేసి బాధితులకు త్వరగా సేవలు అందించాలని కోరారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, కేసులు ఏమాత్రం పెండింగ్‌లో ఉండొద్దని అధికారులను ఆదేశించారు. నేరాల అదుపునకు సాంకేతిక పద్ధతులను ఉపయోగించాలని, క్షేత్రస్థాయిలో సమాచారం ఇచ్చే వనరులను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సమాజంలో నేరాల నియంత్రణకు ప్రజల్లో విస్తృత చైతన్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. డీఎస్పీలు, సీఐలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరుపై, సిబ్బంది విధి నిర్వహణపై నిరంతర క్షేత్ర స్థాయి పర్యవేక్షణ ఉంచాలని, సిబ్బందిని ఎప్పటికప్పుడు మోటివేషన్ చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ రవి, డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు వెంకటయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్ రావు, రాజశేఖర్, డివిజన్ ఎస్సైలు, టెక్నికల్ టీం ఎస్ఐ రాజశేఖర్, డిసిఆర్బి ఎస్ఐ ఝాన్సిరాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

## జిల్లా వైద్యాధికారి ఆళ్లపల్లి మండలం ప్రభుత్వ హాస్పటల్ తనిఖీ



**ఆళ్లపల్లి ఆగస్టు11( జనం సాక్షి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ.ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి తుకారం రాథోడ్ మాట్లాడుతూ మండల ప్రభుత్వ వైద్య కేంద్రంలో అన్ని మెడిసిన్ ను అందుబాటులో ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు ఏజెన్సీ గ్రామాలలో ప్రబలకుండా మండల ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజల నుండి హాస్పిటల్ పై చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని వైద్య సిబ్బందికి తెలిపారు మలేరియా డెంగ్యూ టైఫా ఉన్న వారికి సకాలంలో వైద్యం అందేటట్టు చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు మండల ప్రజలు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువలు ఉంచకుండా చూసుకోవాలని దీనిపై ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.మండల వైద్య కేంద్రానికి డాక్టర్ లేనందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దీన్ని పరిగణంలో తీసుకొని ప్రభుత్వానికి రిఫర్ చేశామని తెలిపారు మండల ప్రభుత్వ ఆస్పటల్ వైద్య సిబ్బంది అటెండెన్స్ పరిశీలించడం జరిగిందని మండల ప్రభుత్వ వైద్య సిబ్బంది సకాలంలో హాజరుకావాలని వైద్య సిబ్బందికి చురుకలంటించారు.ఈ కార్యక్రమంలో.డే డి ఎండ హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్,మండల ప్రభుత్వ పిఎస్సి మెడికల్ ఆఫీసర్ గోపి లాల్, హెల్త్ హెడాక్టర్ రమాదేవి, హెచ్ ఈ ఓ రామకృష్ణ,హెల్త్ జూనియర్ అసిస్టెంట్,హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం లు,ఎల్.టి,ఫార్మాసిస్ట్,ఎఫ్ ఎన్ ఓ,మిగతా వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు సాగు జలాలు అందించాలి

## వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి




**చంద్రుగొండ, ఆగస్టు 11 (జనంసాక్షి):** గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించే ముందు జిల్లాలోని స్థానిక భూములకు సాగునీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర మంగళవారం చంద్రుగొండ మండలానికి చేరుకుంది. స్థానిక ప్రధాన సెంటర్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.జిల్లాలోని సహజ వనరులను ప్రభుత్వం కారుచౌకగా దోచుకునేందుకు అవకాశం కల్పిస్తోందని విమర్శించారు. వెంగళరావు ప్రాజెక్టు మరమ్మతులను పూర్తి చేసి మూడు వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని కోరారు. దశాబ్దాలుగా జిల్లాలో నివసిస్తున్న వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి, వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని అన్నారు.పోడు భూముల వ్యవహారంలో అటవీ అధికారి శ్రీనివాసరావు మృతి బాధాకరమని, సీపీఐగా ఈ ఘటనను ఖండిస్తున్నామని తెలిపారు. అయితే ఈ ఘటనను సాకుగా చూపి పోడుదారులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడటం సరికాదన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పోడు పట్టాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూ లంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తోందని విమర్శించారు. దీని వల్ల నిరుద్యోగం పెరుగుతో ందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీ ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, డి.వెంకన్న, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమాలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దసురు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి.వీరస్వామి, ఎస్కే ఫహీం, గార్లపాటి రామనాథం, బొర్ర కేశవులు, జడ శ్రీను, రామలక్ష్మయ్య, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కట్లేరు కాలువ పనులను పరిశీలించిన మధిర ఏఎంసీ చైర్మన్

**ఎర్రుపాలెం,ఆగస్టు 11 (జనంసాక్షి):** మండలంలో మామునూరు గ్రామంలో కట్లేరు కాలువపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఇరిగేషన్ సీఈ వాసంతి తో కలసి మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ బండారు.నరసింహారావు మంగళవారం పరిశీలించారు.ఎర్రుపాలెం మండలంలో కట్టలేరు ఆనకట్ట ఆధునీకరణ లో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరి అయిన పనులను సంబంధిత శాఖ అధికారులతో కలిసి కాలువ లైనింగ్ మరియు కాలు పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు.అనంతరం రైతుల కోరిక మేరకు ఎడమ, కుడి కాలువల్లో అక్కడక్కడ పశువులు ఎక్కి దిగుటకు ర్యాంపులు,అలాగే తూములకు సరి గ్గా నీరు ఎక్కుటకు కావలసినటు వంటి డ్రాప్లు నిర్మించా లని సి ఈ వాసంతి గారిని కోరగా ఆయా



ప్రాంతాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు. వీరితోపాటు ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీకాంత్,ఈ ఈ మధు,డి ఈ సాంబయ్య, ఏ ఈ లు వనిజ, రాజేశ్వరరావు,రాము,వంశి సర్పంచ్ లు షేక్ పెద్ద బాబు సాహెబ్,బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి,కామసాని శ్రీనివాస్ రెడ్డి,మారబత్తుల స్వామి రైతులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ నేటి నుండి అక్టోబర్ 12 తేదీ వరకు నిర్వహింపబడే ఇంటిగ్రేటెడ్ క్యాంపైన్ ప్రణాళికలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. టార్గెట్ ఇంటర్వెన్షన్, మొబైల్, కమ్యూనిటీ ఆధారిత హెచ్ఐవీ స్క్రీనింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, అవసరమైన వారికి సకాలంలో పరీక్షలు ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన ప్రతి వ్యక్తిని ఏఆర్టీ చికిత్సకు అనుసంధానం చేయడంతో పాటు, చికిత్సలో క్రమం తప్పకుండా కొనసాగించేలా ఫాలోఅప్ చేయాలని పేర్కొన్నారు. వైరల్ లోడ్ పరీక్షలు, సేవలను సమర్థవంతంగా అందిస్తూ, హెచ్ఐవీ నియంత్రణలోని లక్ష్యాన్ని సాధించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గర్భిణీ మహిళలకు హెచ్ఐవీ, సిఫిలిస్ పరీక్షలు తప్పనిసరిగా అందేలా చూడడంతో పాటు, తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ సంక్రమణను నివారించే సేవలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. హెచ్ఐవీ పరీక్షా కిట్లు, ఏఆర్టీ మందులు, ప్రయోగశాల సేవలు, ఇతర అవసరమైన లాజిస్టిక్స్ అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో శిరీష, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెండెం వెంకటరమణ, డిపిఓ యాదగిరి, ఎయిడ్స్ లేప్రాసి ప్రోగ్రాం అధికారి డా,ప్రసిద్ధ్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డా. చంద్రశేఖర్, డా. మాధవ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా. వెంకటేశ్వర్లు, డా. కోటిరత్నం, డా. నాజియా, డా. శ్రీశైలం, ఎయిడ్స్ సొసైటీ సీఈవో, ఉమ్మడి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుధాకర్,ఉమ్మడి జిల్లా సుపర్వైజర్ సంపతయ్య, ఏఆర్టి వైద్యాధికారి డా. శ్రావణి, డిప్యూటి డెమో వి. సంజీవ్ రెడ్డి, డిపిఓ ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# చేయూత కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

### అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పు లేదు
### గతంలో అమల్లో ఉన్న మార్గదర్శకాల ప్రకారమే కొత్త పింఛన్లు
### ఆగస్టు 31 వరకు దరఖాస్తుల స్వీకరణ




**కొండమల్లేపల్లి, ఆగస్టు 11 (జనంసాక్షి):** అర్హులైన పేదలు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా చేయూత సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తొలిదశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. కొత్త పింఛన్ల కోసం అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పు చేయలేదు. గత ప్రభుత్వాల హయాంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న ఎలిజిబిలిటీ క్రైటీరియానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రామాణికంగా తీసుకుంటోంది. 2014 నుంచి 2018 మధ్య జారీ చేసిన సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల్లోని నిబంధనల ప్రకారమే అర్హతను పరిశీలిస్తారు. ప్రజాపాలన వారోత్సవాలు 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభలు, ప్రజావాణిలో ఇప్పటికే అందిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. గతంలో దరఖాస్తు చేసి అవసరమైన అన్ని పత్రాలు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. అవసరమైన పత్రాలు సమర్పించని వారు లేదా ఇప్పటి వరకు దరఖాస్తు చేయని అర్హులు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత నిర్ధారణ కోసం సంబంధిత శాఖల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను పొందేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు. వితంతువులకు భర్త మరణ ధ్రువపత్రం, ఒంటరి మహిళలకు సెపరేషన్ లేదా స్థానిక విచారణ నివేదిక గీత కార్మికులకు ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ, చేనేత కార్మికులకు చేనేత–జౌళి శాఖ ధ్రువీకరణ, ఫైలేరియా బాధితులకు వైద్య ఆరోగ్య శాఖ ధ్రువీకరణ అవసరం. దరఖాస్తుల పరిశీలన అనంతరం నిర్దేశిత అధికారులు క్షేత్రస్థాయిలో అర్హతను తనిఖీ చేస్తారు. ఆ తర్వాత అర్హుల జాబితాను జిల్లా స్థాయికి పంపి, జిల్లా కలెక్టర్ ఆమోదంతో పింఛన్ మంజూరు ప్రక్రియ పూర్తి చేస్తారు. ప్రతి అర్హుడికి చేయూత అందించాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సమాఖ్యలకు కూడా బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా ప్రతి అర్హత కలిగిన వితంతువు, ఒంటరి మహిళకు దరఖాస్తు చేసుకోవడం అవసరమైన ధ్రువపత్రాలు పొందడంలో సహకరించాలని సూచించారు..కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను ఆగస్టు 31, 2026 వరకు స్వీకరిస్తారు. దరఖాస్తులతో పాటు వివరాలను చేయూత పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను కూడా వెంటనే చేపట్టనున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పారదర్శకంగా నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో ఉన్న అర్హత నిబంధనలనే కొనసాగిస్తూ అర్హులైన వారికి సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రక్రియను వేగవంతం చేసింది.

# ఐటీడీఏ కాంప్లెక్స్‌లో సబ్ స్టేషన్ నిర్మాణం పనులు వేగవంతం చేయండి

### సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్



**భద్రాచలం ఆగస్టు 11 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- భద్రాచలం ఐటీడీఏ నివాస గృహాలు, పరిసరాల్లో నివసిస్తున్న కాలనీలోని కుటుంబాలకు సౌకర్యవంతంగా విద్యుత్ కొరత, సమస్యలు తలెత్తకుండా చేపడుతున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యుత్తు సరఫరా అయ్యేలా సంబంధిత విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని 33/11 కె.వి సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ నివాస గురు గృహాలు, ఐటీడీఏ పరిధిలోని శివారు కాలనీలలో లోవోల్టేజి, విద్యుత్ సమస్య వలన పరికరాలు ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైపోతున్నట్లు ప్రజల విజ్ఞప్తుల మేరకు విద్యుత్ శాఖ ద్వారా మూడు కోట్ల రూపాయల వ్యయంతో మార్చి నెలలో సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు ప్రారంభించడం జరిగిందని, ఈ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు శరవేగంతో నడుస్తున్నాయన్నారు. ఈ రెండు నెలలలో సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి పూర్తిచేసి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపడుతామన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణ వలన భద్రాచలం పట్టణ శివారు కాలనీలలో విద్యుత్ సమస్య అనేది ఉండదని, దాదాపు 5 వేల కుటుంబాలకు నిరంతరంగా విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ విద్యుత్ శాఖ అధికారి వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకానికి పాడైపోయిన స్క్రాప్ మిషనరీ




**భద్రాచలం ఆగస్టు 11 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలంలోని విస్తా కాంప్లెక్స్ నందు గల ఐటీడీఏ షాపులలో రంగు రాళ్లకు సంబంధించిన పాడైపోయిన స్క్రాప్ మిషనరీ అమ్మకానికి కలదని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగురాళ్లకు సంబంధించిన పాడైపోయిన స్క్రాప్ మిషనరీ సుమారుగా 2.50 టన్నులు, షాప్ నంబర్ 30లో సుమారుగా 1.50 టన్నులు పాడైపోయిన స్క్రాప్ 4 టన్నులు అమ్మకానికి కలదని ఆయన అన్నారు. కావున ఉత్సాహవంతులు స్క్రాప్ కోసం ఈ నెల 14న సాయంత్రం నాలుగు గంటలకు విస్తా కాంప్లెక్స్ లో హాజరై కొనుగోలు చేయవలసిందిగా ఆయన కోరారు. మరిన్ని విషయాలకు చలపతి 944150 7135 ఫోన్ నెంబర్లో సంప్రదించి తెలుసుకోవాలని కోరారు.

## విధి నిర్వహణలో గుండెపోటుతో బ్రాంచి పోస్టుమాస్టర్ రవీంద్రాచారి మృతి



**గుర్రంపోడు, :ఆగస్టు 11, (జనంసాక్షి ) :** గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన పోస్టల్ ఉద్యోగి కాప్పోజు రవీంద్రాచారి (55) విధి నిర్వహణలో ఉండగానే గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. కొప్పోలు గ్రామ బ్రాంచి పోస్టుమాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన, మంగళవారం మధ్యాహ్నం కార్యాలయంలో పని చేసుకుంటుండగా హఠాత్తుగా తీవ్రమైన గుండెనొప్పి రావడంతో కుప్పకూలిపోయారు. దీంతో ఆందోళనకు గురైన సహచర ఉద్యోగులు వెంటనే స్పందించి, చికిత్స నిమిత్తం ఆయనను అంబులెన్స్‌లో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలోనే రవీంద్రాచారి పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయారు. మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. కార్యాలయంలోనే బాధ్యతాయుతమైన అధికారి ఇలా హఠాత్తుగా మృతి చెందడంతో గుర్రంపోడు మండలంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

## నాగులవంచలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**చింతకాని,ఆగష్టు 11(జనం సాక్షి ) :** నాగులవంచ గ్రామ శివారులోని మామిడి తోటలో పేకాట ఆడుతున్న ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. మరో వ్యక్తి పోలీసులను చూసి పరారయ్యాడు. సంఘటనా స్థలంలో రూ.90,110 నగదు, 52 పేకముక్కలు, రెండు మోటార్‌సైకిళ్లు, ఒక ఆక్టివా స్కూటర్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేశారు. ఈ దాడిలో పాల్గొన్న ఎస్ఐ జి. నరేష్, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుళ్లు బషిరుద్దీన్, వెంకటేశ్వరరావు, డ్రైవర్ సురేష్‌లను సీఐ వైరా వై. వి. ప్రసాద్, ఏసీపీ వైరా ఎస్. ఎస్. పాణి అభినందించారు.

## భద్రాచలంలో వైభవంగా భద్రాద్రి రామయ్య కల్యాణం



**భద్రాచలం ఆగస్టు 11(జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింగి. మిథిలా స్టేడియంలోని శ్రీరామసేవ మండపంకు స్వామి వారిని అందంగా అలంకరించి మేళతాళాలు, భాజభజంత్రీల నడుమ తీసుకొచ్చి వేదికపై ఆసీనులను చేశారు. అనంతరం స్వామి వారికి నిత్యకల్యాణం ఘనంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం ను వైదిక బృందం నిర్వహించారు.

# గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



**భద్రాచలం ఆగస్టు 11 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- భద్రాచలం పట్టణాన్ని పచ్చని వసంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రీన్ భద్రాద్రి- భద్రాచలం అధ్వర్యంలో మంగళవారం చర్ల రోడ్లోని ఎస్బీఐ బ్రాంచ్ కార్యాలయం ముందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బీఐ మేనేజరు సత్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రీన్ భద్రాద్రి ఆధ్యక్షులు ఆర్. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నైనా నాటి, అది పెద్ద వృక్షంగా ఎదిగే వరకు సంరక్షించాలని కోరారు.



## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**భద్రాచలం ఆగస్టు 11(జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- రాష్ట్ర టీజీపీఈజేఏసీ పిలుపు మేరకు విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ భద్రాచలంలో ఎన్పీడీసీఎల్ ఉద్యోగులంతా మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎన్పీడీసీఎల్ డీఈ, జేఏసీ జిల్లా కన్వీనర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. కార్మికులు, ఉద్యోగులు, ఉద్యోగుల సంఘాలన్నీ ఏకమైనప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరిస్తే ఉద్యోగులు మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, అంతా ఒక తాటి పైకి వచ్చి ఉద్యమించి న్యాయమైన హక్కులను పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నరసింహారావు, ఉమామహేశ్వరరావు, ఏఏవో సత్యనాఆరయణ, ట్రేడ్ యూనియన్ నాయకులు వెంకట్రాజు, రామకృష్ణ, ఉదయ్, కేటీఎన్ మూర్తి, ఏఈలు రోహిణి, జ్యోతి, ఉపేందర్, మహేష్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, పద్మారావు, వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి రాజారావు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీ సత్య



**భద్రాద్రి కొత్తగూడెం/ఆగస్టు 12/ జనం సాక్షి :** భద్రాచలం పట్టణాన్ని పచ్చని వనంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రీన్ భద్రాద్రి--భద్రాచలం ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఎస్‌బీఐ చర్ల రోడ్ బ్రాంచ్ ఎదుట జరిగిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీ సత్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఆర్. రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రామ్ ప్రసాద్‌రెడ్డి, పూర్వ అధ్యక్షులు డా. గోళ్ల భూపతిరావు, కామిశెట్టి కృష్ణార్జునరావు, ఎస్‌బీఐ చర్ల రోడ్ భద్రాచలం క్యాష్ ఆఫీసర్ మల్లారెడ్డి, గౌతమి, మోహిని, భార్గవ్, అజిత్, ఎస్‌బీఐ సిబ్బంది, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, దాతలు, వృక్ష ప్రేమికులు, స్థానికులు పాల్గొన్నారు

## సింగరేణి - సిఎంపిఎఫ్ అధికారుల సంయుక్త ప్రయాస్ సమాధాన్ సమావేశం




**భద్రాద్రి కొత్తగూడెం/ఆగస్టు 12/జనం సాక్షి :** సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం సింగరేణి ఉద్యోగుల మరియు కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన సిఎంపిఎఫ్ రీఫండ్/పెన్షన్ క్లెయిమ్‌లను C-CARES అప్లికేషన్ లో పొందుపరిచే ప్రక్రియపై అవగాహన కలిపించటానికి సింగరేణి- సిఎంపిఎఫ్ఓ సంస్థలు సంయుక్తముగా కొత్తగూడెం రీజియన్ లోని కొత్తగూడెం, ఇల్లందు మరియు మణుగూరు ఏరియాల పర్సనల్, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అధికారులతో మరియు సంబంధిత సిబ్బందితో ప్రయాస్ మరియు సమాధాన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్, సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ లు వంశీధర్ కుసుంభ, శ్రీమతి ఎం.కనకమ్మ హాజరైనారు. ఈ సంధర్భముగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బొగ్గు గని ఉద్యోగులకు సంబందించిన పెన్షన్ మరియు పిఎఫ్ క్లెయిమ్ లను వేగవంతముగా జ-CARES అప్లికేషన్ ద్వారా పరిష్కరించటం ఈ ప్రయాస్ మరియు సమాధాన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రయాస్ మరియు సమాధాన్ సమావేశంలో సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ వంశీధర్ కుసుంభ మాట్లాడుతూ C-CARES ద్వారా రీఫండ్/పెన్షన్ క్లెయిమ్‌లను తప్పులు లేకుండా సకాలంలో సమర్పించడం, రిటర్న్ చేయబడిన క్లెయిమ్‌లను నిర్ణీత సమయంలోపు సమర్పిచాలని, సూచనలను చేశారు. ఈ సమావేశంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ ఉ సెక్యూరిటీ శ్రీ కే.అజయ్ కుమార్, సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ లు శ్రీ వంశీధర్ కుసుంభ, శ్రీమతి ఎం.కనకమ్మ ఏజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డిజిఎం(పర్సనల్) లు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డిజిఎం(ఎఫ్‌డఏ) సిహెచ్.రమేష్, సీనియర్ పిఓ లు ఎం.మురళి, జి.సుధాకర్, కే.శ్రీనివాస్, సిఎంపిఎఫ్ అసిస్టంట్ కమిషనర్ పి.చిరంజీవి, మరియు ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు

## తెలంగాణ మట్టి పరిమళాన్ని తరతరాలకు అందిస్తున్న వారసులు కళాకారులు

### TUWJ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ



**భద్రాద్రి కొత్తగూడెం/ఆగస్టు 12/జనం సాక్షి :** తెలంగాణ అంటే కేవలం ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని, తెలంగాణ అంటే ఒక జీవన సంస్కృతి, తెలంగాణ అంటే ఆట, పాటల పుట్ట... తెలంగాణ అంటే విభిన్న సంస్కృతుల, సంప్రదాయాల గడ్డ... తెలంగాణ అంటే పల్లె మట్టి పరిమళమని, ఆ మట్టి పరిమళాన్ని తరతరాలకు అందిస్తున్న గొప్ప వారసులు మన జానపద కళాకారులని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఝఔజీ) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అన్నారు. మంగళవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, గాజుల రామారంలోని పద్మావతి కన్వెన్షన్ లో, "కలాలు, గలాల వేదిక" నిర్వహించిన బోనాల కళా జాతరకు ఆయన ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రముఖ ప్రజా గాయకుడు దరువు అంజన్న ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, పుస్తకాల్లో లేని చరిత్రను పాటల ద్వారా ప్రజలకు నేర్పి, వారిని చైతన్య పరిచేవాళ్ళే ప్రజా కళాకారులని, సామాన్యుల జీవితాలను, రైతుల కష్టాలను, కూలీల మహిళల భావాలను, పల్లె జీవనాన్ని తమ కళలో ప్రతిబింబించిన ఘనత కళాకారులకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. కళాకారుడి చేతిలోని డప్పు కేవలం ఒక వాయిద్యం మాత్రమే కాదని, అది ప్రజల గుండె చప్పుడని, అతని గొంతులో వినిపించే పాట కేవలం వినోదం మాత్రమే కాదని, అది సమాజానికి ఒక సందేశం, ఒక చైతన్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే కళాకారుడిని కేవలం వినోదం అందించే వ్యక్తిగ కాకుండా, ఒక చరిత్రకారుడిగా, ఒక సామాజిక కార్యకర్తగా, ఒక చైతన్యవంతుడిగా, ప్రజల గొంతుక చూడాలని విరాహత్ అలీ అన్నారు. కళ బతికితే సంస్కృతి బతుకుతుందని, సంస్కృతి బతికితే సమాజం బతుకుతుందని, సమాజం బతికితే మన అస్తిత్వం బతుకుతుందని ఆయన స్పష్టం చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జి. బాల్ రాజ్ గౌడ్ తో పాటు కళాకారులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## ప్రశ్నించే ప్రతి గొంతు కమ్యూనిజమే

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల్లో జోరుగా సిపిఐ ప్రజాచైతన్య యాత్ర



**భద్రాద్రి కొత్తగూడెం/ఆగస్ట్ 12 (జనంసాక్షి)** సమాజంలో ప్రశ్నించే ప్రతి గొంతులోనూ కమ్యూనిజం భావజాలం దాగి ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ నిర్వహించిన ప్రజాచైతన్య యాత్రలో భాగంగా చుంచుపల్లి మండల కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎండి రజబ్ అలీ స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చుంచుపల్లి, సుజాతనగర్ మండల కేంద్రాల్లో జరిగిన చైతన్య యాత్ర యాత్రల బహిరంగ సభల్లో అయన మాట్లాడారు. సమాజ పరిణామాలపై అవగాహన పెంచి ప్రజలను చైతన్యపరిచే శక్తి ఒక్క కమ్యూనిస్టులకే ఉందన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లక్షలాది మంది విద్యార్థులు, యువత సాగించిన ఐక్య ఉద్యమాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగిరావాల్సి వచ్చిందని గుర్తుచేశారు. కష్టపడి చదివిన యువతకు ఉపాధి కల్పించకుండా వరుస పేపర్ లీకేజీలతో వారి భవిష్యత్తుతో ఆడుకోవడం దారుణమన్నారు. దేశ సంపదంతా కొద్దిమంది బడా కార్పొరేట్ల చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని, రాత్రింబవళ్ళు శ్రమించే కార్మికులు, అన్నదాతలైన రైతులకు తగిన ప్రతిఫలం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ కార్మిక చట్టాలను నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. నింగినంటిన నిత్యావసరాల ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం దుర్భరంగా మారిందని, పంటలకు సరైన మద్దతు ధర లేక రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చలి చీమలన్నీ ఐక్యమైతే విప్లవ సైన్యంగా మారినట్లే, బాధితులంతా ఏకమైతే ఏ ప్రభుత్వమైనా దిగిరాక తప్పదని స్పష్టం చేశారు. దేశంలో సామాజిక, ఆర్థిక మార్పులకు ఎర్రజెండానే ఏకైక మార్గదర్శకమని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ బద్ధమైన హక్కులను కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పాలక నాయకుల్లో అహంభావం తగదని, అభివృద్ధికి సహకరించి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హితవు పలికారు. చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలో రవాణా సౌకర్యాల మెరుగుదలకు, రహదారులు, వంతెనలు ఇతర అభివృద్ధి పనులు మునుపెన్నడూ లేనివిధంగా జరుగుతున్నాయని, ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామన్నారు. రెండు నెలల్లో కొత్తగూడెం కార్పొరేషన్తోపాటు కొత్తగూడెం నియోజకవర్గంలో మార్పు చూడబోతున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ నిరంతరం క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యే ఉంటుందని, ఈ చైతన్య యాత్రల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ మున్ముందు బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్ర కుమార్, డి వెంకన్న, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, ఎస్ కే ఫహీం, యాత్ర బృందం సభ్యులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, రత్నకుమారి, ధనలక్ష్మి, షహీన్, షమీమ్, ఎండి యూసుఫ్, బోయిన విజయ్, బండి నర్సింహా, నిమ్మల రాంబాబు, కాటూరి రాము, మేదిని లక్ష్మి, దార లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.